# వరుస చోరీలతో ప్రజలు బెంబేలు..



చోరీ జరిగిన ఇంట్లోచిందరవందరగా పడిఉన్న బట్టలు




సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి జగదీష్

**దాచేపల్లి/గురజాల, జనవరి 15 ఆంధ్రప్రభ:** పట్టణం నడి కుడిలో సీసీ కెమెరాలు పగలగొట్టి మరీ దోపిడి కి పాల్పడుతున్నారు. సంక్రాంతి పండుగ సందర్బంగా ఊర్లకు వెళ్లిన వారి రెండు ఇళ్లల్లో సీసీ కెమెరాలు పగలగొట్టి దోపిడీకి పాల్పడిన ఘటన సాయిబాబా గుడి వీధిలో జరిగింది. నాలుగు లక్షల నగదు, బంగారం వెండి ఆభరణాలు చోరీ జరిగినట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు . సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. చోరికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ఐదు ఇళ్లు ఇంటికి తాళాలు వేసి పండుగకు వూరు వెళ్లిన సమ యంలో దొంగలు దోపిడీకి పాల్పడ్డట్టు పోలీసులు గుర్తిం చారు. కొన్ని ఇళ్లల్లో యజమానులు ఊర్లకు వెళ్ల డంతో ఎంత చోరీ జరిగిందనే విషయం తెలియాల్సి ఉంది .

డిఎస్పి జగదీష్ మాట్లాడుతూ నియోజకవర్గం దాచేపల్లి గురజాల పట్టణాలలో మంగళవారం రాత్రి దొంగలు వరుస చోరీలకు పాల్పడుతున్నారని విషయం తెలిసిన వెంటనే అక్కడకు వెళ్లి పరిశీలించానని రెండు మూడు రోజుల్లో క్లూస్ టీం ద్వారా దొంగలను పట్టుకుంటామన్నారు. అనంతరం ఊర్లకు వెళ్లేవారు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇస్తే వారికి ఉచితంగానే సీసీ కెమె రాలు బిగించి తగిన భద్రత కల్పిస్తామని దానికి ఎటు వంటి చార్జ్ వసూలు చేయమని ఆయన తెలిపారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్టు



మాట్లాడుతున్న సీఐ బ్రహ్మయ్య, ఎస్ఐ సంధ్యారాణి, సిబ్బంది

**సత్తెనపల్లి,జనవరి 15(ఆంధ్రప్రభ):** నియోజిక వర్గ లోని రాజకీయ నాయకుల పేర్లు చెప్పి ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేస్తున్న అమాస భాను అలియాస్ పవన్, రాజేష్ ను అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ బి బ్రహ్మయ్య, పట్టణ ఎస్సై ఎం సంధ్యారాణి బుధవారం తెలిపారు. చిత్తూరు జిల్లాకు చెందిన అమాస భాను చెడు వ్యసనాలకు అలవాటు పడి గతంలో రాజకీయ నాయకుల వద్ద పి ఆర్ ఓ గా పనిచేసాడని, చాలా మంది నాయకులు తెలుసని ఆ పలుకబడితో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేశాడని తెలిపారు. ఆ తరువాత అతని పై చిత్తూరు జిల్లాలో పలు కేసు కేసులు నమోదైనట్లు చెప్పారు. అరెస్టు కాబడి బెయిల్ పై బయటకు వచ్చినా కూడా అతనిలో మార్పు రాలేదు... ఆ క్రమంలో మరలా గతంలో మాదిరిగానే మరలా ఉద్యోగాలను ఇప్పిస్తానని చీటింగ్ చేస్తూ తనకు పరి చయ మైనా 2వ ముద్దాయి అయిన నాగమల్లేశ్వరరావు తో పరిచయం ఏర్పడి, అతని సపోర్ట్ తో సత్తెనపల్లి నియోజకవర్గంలోని పొలిటికల్ వాట్సప్ గ్రూప్ లలో ఉన్న సభ్యుల ఫోన్ నంబర్లను సేకరించి, వారికి ఫోన్లు చేసి రాజమండ్రి, తిరుపతి, రేణిగుంట ఎయిర్ పోర్టులలో జాబ్స్ ఇప్పిస్తానని నమ్మబలికి ఫోన్ పే ద్వారా డబ్బులు వేయించుకొని మోసం చేస్తూ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ, సత్తెనపల్లి డీఎస్పీ ఉత్తర్వుల మేరకు సత్తెనపల్లి టౌన్ సిబ్బంది ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు.

# వైసీపీకి పూర్వవైభవం తెస్తాం : వైవీ



వైవి సుబ్బారెడ్డితో మాట్లాడుతున్న మాదిరెడ్డి

**గుంటూరు ఈస్ట్, జనవరి 15 ( ఆంధ్రప్రభ) :** సంక్రాంతి పండుగను పురస్కరించు కొని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు వై వి సుబ్బారెడ్డిని ఒంగోలులోని వారి స్వగృ వాం లో వైసిపి అధ్యాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ సంద ర్భంగా వైవి సుబ్బారెడ్డి శ్రీనివా సరెడ్డితో పార్టీ విషయాలపై చర్చించారు. అనంతరం వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైసిపి పార్టీకి పూర్వ వైభవం తెస్తామని తెలిపారు.మొదటినుంచి పార్టీ కోసం కష్టపడుతున్న ఏ ఒక్కరిని విస్మరించే ప్రసక్తే లేదని, మంచి రోజులు త్వరలో రానున్నాయన్నారు. వైసిపి ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు సమన్వయంతో పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ ముందుకు సాగాలని సూచించారు. మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్య మంత్రిని చేస్తామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో యక్కంటి చిన్నపరెడ్డి, దొండేటి వెంకటరామిరెడ్డి, మాదిరెడ్డి నితిన్ రెడ్డి, పసారి సాయి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



చెన్నారెడ్డి మృతదేహం

**గురజాల, జనవరి 15 ( ఆంధ్రప్రభ)** గురజాలలో సంక్రాంతి పర్వదినం మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో జంగమహే శ్వర పురం గ్రామానికి చెందిన తేలుకుట్ల చెన్నారెడ్డి (76) అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు చెన్నారెడ్డి గురజాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యు డి సి గా పని చేశారు. వివరాల ప్రకారం.. స్థానిక గుంటూరు రోడ్డులో ద్విచక్ర వాహనంపై వస్తున్న చెన్నారెడ్డిని మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో డివైడర్ కు తల తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు మగ సంతానం కలరు. ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కార్యదర్శిగా చెన్నారెడ్డి పని చేశారు. ఈయన మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ఎన్జీవో అసోసియేషన్ ప్రగాఢ సానుభూతి తెలిపింది. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎలాంటి ఫిర్యాదు నమోదు కాలేదని తెలుస్తుంది.

## పేకాట స్థావరాలపై మెరుపుదాడులు

**వేమికొండూరు జనవరి 15 ఆంధ్రప్రభ:** మండల పరిధిలోని పేకాట రహస్య స్థావరాలపై పోలీసులు బుధవారం మెరుపు దాడులు చేశారు.డోకిపర్రు గ్రామంలో రహస్య స్థావరంలో పేకాట ఆడుతున్న ఆరు గురు వ్యక్తులను సీఐ నాగూర్ మేరా సాహెబ్ తన సిబ్బందితో చాకచక్యంగా పట్టుకున్నారు.



వారి వద్ద 5200 నగదును,పేక ముక్కలను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు.ఈ ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈ తనిఖీలలో సిఐ వెంట ఎస్సై ఖాజిబాబు, స్పెషల్ బ్రాంచ్ నుండి రమేష్,కానిస్టేబుళ్లు సైదా,అనిల్ పాల్గొన్నారు.


**ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

Aadhar Housing Finance Ltd

**కార్పొరేట్ కార్యాలయం:** 802, నటరాజ్ బై రుస్తుంజీ, వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే, సర్ ఎం.వి.రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబాయి-400069, మహారాష్ట్ర.
**గుంటూరు శాఖ:** సర్వే నెం.59, పాత మున్సిపల్ వార్డు నెం.1, కొత్త వార్డు నెం.3, బ్లాక్ నెం.8, డోర్ నెం.4-1, గాయత్రి ప్లాజా, 3వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్డు, గుంటూరు టౌన్, కొరిటిపాడు సబ్ జిల్లా, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522007
**మంగళగిరి శాఖ:** 59ఎ-1-3, మూడవ అంతస్తు, బర్గర్ కింగ్ పైన, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ వార్డు-8, ఆర్.ఎస్.నెం. 131/2, ఎన్‌హెచ్-16, మెయిన్ బెంజ్ సర్కిల్ రోడ్డు, విజయవాడ- 500008.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 (1)తో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద దిగువ సంతకందారు ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎహెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ తెలిపిన రుణగ్రహీత(ల) ("సదరు రుణగ్రహీత(లు)")కు అధీకృత అధికారి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి వారికి జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీసు(లు) లో పేర్కొనబడిన మొత్తాలను, అవి దిగువ కూడా ఇవ్వబడినవి, తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. పై దానికి సంబంధించి సదరు రుణగ్రహీత(లు) లకు ఇందుమూలముగా మరోసారి తెలియజేయునది ఏమనగా సదరు రుణగ్రహీత(లు) ద్వారా వ్రాయబడిన ఏదేని ఇతర దస్తావేజులు / వ్రాతలతో చదవబడే రుణ ఒప్పందం క్రింద దిగువ పేర్కొనబడిన తేదీ (ల) నుండి చెల్లింపు మరియు/ లేదా పరిష్కారమయ్యే తేదీ(లు) వరకు చెల్లించవలసిన, సదరు డిమాండ్ నోటీసు (లు) లో వివరించిన విధంగా తదుపరి వడ్డీతోపాటు దిగువ పేర్కొనబడిన మొత్తాలను ఈ నోటీసు ప్రచురణ నుండి 60 రోజులలోపు, ఎహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించగలరు. రుణం యొక్క బాకీ తిరిగి చెల్లించుటకొరకు హామీగా వరుసగా సదరు రుణగ్రహీత(లు) ద్వారా ఎహెచ్‌ఎఫ్‌ఎల్ కు దిగువ ఆస్తులు తనఖా ఉంచబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(ల)/ సహరుణగ్రహీత/ గ్యారంటూరు (ల) యొక్క పేరు | డిమాండు నోటీసు తేదీ & మొత్తం | స్థిరాస్తి యొక్క వివరం |
|---|---|---|---|
| 1. | (లోన్ కోడ్: 22310000132 గుంటూరు శాఖ) సైదా గుత్తికొండ షేక్ (రుణగ్రహీత) నజీమ గుత్తికొండ షేక్ (సహ-రుణగ్రహీత) | 09-01-2025 ₹ 5,32,812.00 | దిగువ ఆస్తి యావత్తు: పల్నాడు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు సబ్ జిల్లా, క్రోసూరు మండలం, దొడ్లేరు గ్రామపంచాయతీ ఏరియా, దొడ్లేరు గ్రామం, డి.నెం. 223-కె, విస్తీర్ణం 88-78 చ.గ.ల స్థలం, ఆర్‌సిసి ఇంటి తో పాటు ప్లింత్ ఏరియా, 450 చ.అ.లు, ఎసిసి పై కప్పు స్నానాల గది ప్లింత్ ఏరియా, 60 చ.అ.లు, డోర్ నెం. 3-3, కలిగినది అసెస్‌మెంట్ నెం. 603, అన్ని బిగింపులు మరియు ఫిటింగ్‌లతో పాటు, **సరిహద్దులు : తూర్పు:** 7 అడుగుల వెడల్పు పోవు దారి, , 63-6 అడుగులు, **పడమర:** షేక్ గుత్తి కొండ పెద కాసీం సైదా యొక్క స్తలం 63-6 అడుగులు, **ఉత్తరం:** రోడ్డు, 12-7 అడుగులు, **దక్షిణం:** మైలా శివ యొక్క స్థలం, 12-7 అడుగులు |
| 3. | (లోన్ కోడ్: 24100000660 మంగళగిరి శాఖ) భుజంగరావు పేరం (రుణగ్రహీత) దైవ విజయకుమారి పేరం (సహ-రుణగ్రహీత) శ్రీనివాసరావు బాకీ (గ్యారంటూరు) | 09-01-2025 ₹ 16,49,931.00 | విస్తీర్ణం 96 చ.గ.లు, ఖాళీ ఇంటి స్థలం, సర్వే నెం. 76 ఎ2 డోర్ నెం.2 72 1 బ్లాక్ నెం.2 సర్వే నెం. 7 6 ఎ1 తుల్లూరు గ్రామపంచాయతీ తుల్లూరు మండలం, గుంటూరు - 522237, ఆంధ్రప్రదేశ్. **సరిహద్దులు : తూర్పు:** పంచాయతీ బజారు, **పడమర:** పేరం బాబురావు యొక్క ఆస్తి, **ఉత్తరం:** మెరిగ లక్ష్మయ్య యొక్క ఆస్తి, **దక్షిణం:** పంచాయతీ బజారు |

ఒకవేళ సదరు **రుణగ్రహీతలు** పైన పేర్కొనబడిన విధంగా ఎహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించడంలో విఫలమైతే, వ్యయాలు మరియు పరిణామాలకు సదరు రుణగ్రహీతల పూర్తి రిస్క్‌తో చట్టం యొక్క సెక్షన్ 13 (4) మరియు వర్తించే రూల్స్ క్రింద పై హామీగల ఆస్తులపై ఎహెచ్‌ఎఫ్‌ఎల్ వారు చర్య తీసుకొనగలరు. ఎహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా పద్ధతుల ద్వారా పైన పేర్కొనబడిన ఆస్తులు బదలాయించుటకు చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేధించబడినారు. సదరు చట్టం యొక్క నిబంధనలు లేదా రూల్స్‌ను ఉల్లంఘించే లేదా ఉల్లంఘించుటకు ప్రయత్నించే ఎవరేని వ్యక్తి చట్టం క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా జైలు శిక్ష మరియు / లేదా అపరాధ రుసుము విధింపబడుట కొరకు బాధ్యుడవుతాడు.

ప్రదేశం : గుంటూరు మరియు మంగళగిరి
తేది : 16-01-2025

సం/- అధీకృత అధికారి
ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **30 జనవరి, 2025**న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942511731 | గోన శ్రీదేవి | తండ్రి అర్జున రావు | 2-70-1, సుగుణ లంక, చిలుమూరు, గుంటూరు ఆంధ్రప్రదేశ్ - 522301 | 25-05-2024 | 47988.68 |

**వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్